క్లుప్తంగా

వీధిలైట్ల ఏర్పాటు



గ్రామస్తులు, వలంటీర్లకు వీధిలైట్లు అందిస్తున్న మక్బూల్ యువసేన కార్యకర్తలు

గాండ్లపెంట: మండల పరిధిలోని తూపల్లి పంచాయతీ కటకంవారిపల్లి గ్రామంలో మక్బూల్ యువసేన ఆధ్వర్యంలో గురువారం వీధిలైట్లను ఏర్పాటు చేశారు. గ్రామంలో గడిచిన మూడు నెలలుగా వీధి లైట్లు వెలగకపోవడంతో గ్రామస్తులు, వలంటీర్లు కదిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన మక్బూల్ వెంటనే యువసేన కార్యకర్తలను పంపి గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామ వలంటీర్ల ద్వారా గ్రామంలో వీధిలైట్లను ఏర్పాటు చేయించారు. గ్రామ వలంటీర్లు, గ్రామస్తులు బీఎస్ మక్బూల్ అహ్మద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్సాహంగా వ్యాసరచన పోటీలు



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

బత్తలపల్లి: స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం డీఎస్ఆర్ గ్రూప్స్ ఎండీ డాక్టర్ టి.సుధాకర్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు గణతంత్ర దినోత్సవంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలకు శుక్రవారం బహుమతులు అందజేయనున్నారు. కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ రాజశేఖర్, మార్కెటింగ్ ఆఫీసర్ హర్షవర్ధన్, సేల్స్ ఆఫీసర్ దివాకర్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సేవా దృక్పథం అలవర్చుకోండి



ఎన్ఎస్ఎస్ క్యాంప్‌ను ప్రారంభిస్తున్న సీనియర్ అధ్యాపకులు

ధర్మవరం రూరల్: విద్యార్థి దశ నుంచే సేవా దృక్పథం అలవర్చుకోవాలని సర్పంచ్ పిట్టా నరసమ్మ సూచించారు. గురువారం మండల పరిధిలోని గొట్లూరు గ్రామంలో ధర్మవరం కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ క్యాంప్ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ కె.ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన గొట్లూరు గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్, సీనియర్ అధ్యాపకులు షమీయుల్లా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గోపాల్‌నాయక్ మాట్లాడారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈనెల 31 వరకూ శిబిరం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు భువనేశ్వరి, సచివాలయ సిబ్బంది తుకారాం, అశోక్ కుమార్, సురేంద్ర పాల్గొన్నారు.

ఆర్డీటీ గృహాలు ప్రారంభం



నూతన గృహాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

అమరాపురం: మండలంలోని బసవనపల్లిలో ఆర్డీటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన 23 గృహాలను స్పాన్సర్లు గురువారం ప్రారంభించారు. ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్ మల్లికార్జున, ఏటీఎల్ సావిత్రి మాట్లాడుతూ గత ఏడాది ఆర్డీటీ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి, వారికి నూతనంగా గృహాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.2,85,000 వెచ్చించి మొత్తం 23 ఇళ్లను నిర్మించినట్లు తెలిపారు. గురువారం నూతన ఇళ్లను దత్తత తీసుకున్న వారి చేతుల మీదుగా ప్రారంభించినట్లు తెలిపారు. సంస్థ అందిస్తున్న ఆర్థిక సహకారంతో పిల్లలను బాగా చదివించాలన్నారు. కార్యక్రమంలో సీఓ చంద్ర, పాల్గొన్నారు.

జగన్ యాదవ్ పదవీ కాలం పొడిగింపు



కదిరి: మున్సిపల్ పరిధిలోని సైదాపురానికి చెందిన సివిల్ సప్లయ్స్ రాష్ట్ర డైరెక్టర్ ఎస్.జగన్ మోహన్ యాదవ్ పదవీ కాలాన్ని పొడిగించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన రెండేళ్ల పదవీ కాలం కొద్ది రోజుల క్రితమే పూర్తయింది. అయితే జగన్ ప్రభుత్వం ఈయనకు మరోసారి అదే పదవిలో మరికొన్ని రోజులు కొనసాగేందుకు అవకాశం కల్పించింది. ఇందుకు ఆయన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

సీఎం జగనన్నది మాట తప్పని నైజం

- కుంటిమద్ది సభలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



చెన్నేకొత్తపల్లి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి



రామగిరి: సమావేశంలో పాల్గొన్న మహిళా సంఘాల సభ్యులు

రామగిరి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాటతప్పని, మడమ తిప్పని నైజమని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని కుంటిమద్ది, గంతిమర్రి, పోలేపల్లి గ్రామాల్లో వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలను నెరవేర్చిన గొప్ప వ్యక్తి జగనన్న అన్నారు. అయితే టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పులు మాఫీ చేస్తానని అధికారంలోకొచ్చిన పెద్ద మనిషి చంద్రబాబు.. పేదలను విస్మరించారన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన వెంటనే బకాయి మొత్తం చెల్లించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అంతేకాక కొన్నేళ్లుగా ఈప్రాంతంలో మంత్రులు, ఎమ్మెల్యేలుగా పదవులు అనుభవించిన పరిటాల సునీత కుటుంబ సభ్యులు రామగిరి మండలానికి కేవలం 400 ఇళ్లు మాత్రమే ఇచ్చారన్నారు. ప్రస్తుతం అర్హులైన ప్రతి ఒక్కరికీ మండలంలో 4,500 ఇళ్లు ఇచ్చిన ఘనత వైఎస్సార్‌సీపీదన్నారు. గతంలో నాయకుల ఇంటివద్దకు వెళ్లి ప్రజలు తమ సమస్యలను చెప్పుకు నేవారని, ప్రస్తుతం వలంటీర్ వ్యవస్థతో ప్రజల ముంగిటకే పథకాలు చేరుతున్నాయన్నారు. కొన్నేళ్లుగా చుక్క నీరులేక కళతప్పిన పేరూరు డ్యాంకు హంద్రీనీవా ద్వారా నీటితో నింపిన చరిత్ర ఉందన్నారు. నియోజక వర్గంలో అన్నిచెరువులను నింపినట్లు తెలిపారు. ముత్యాలమ్మ ఆలయాన్ని దేవదాయశాఖ పరిధిలోకి తీసుకురావడంతోపాటు త్వరలో రామగిరి బంగారు గనులను తెరిపించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. ముందుగా కుంటిమద్దిలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో వైఎస్ఆర్ ఆసరా చెక్కును పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మీనుగ నాగమ్మ, జెడ్పీటీసీ నాగార్జున, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కర్రా హనుమంతరెడ్డి, సర్పంచులు నరేంద్ర, మీనుగ నాగరాజు, ఓబిరెడ్డి, చెన్న కేశవరెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, ఆదిరెడ్డి, జయచంద్రారెడ్డి, సాకే ఆది, రమేష్, జయచంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీలు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

అసరాతో మహిళల జీవితాల్లో వెలుగులు

చెన్నేకొత్తపల్లి: వైఎస్సార్ ఆసరాతో డ్వాక్రా అక్కచెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు నింపుతున్నట్లు రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని నాగసముద్రం గ్రామంలో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత మెగా చెక్కు పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మహిళా సాధికారతను చేసి చూపించారన్నారు. మహిళా శక్తి అండగా ఉంటే, సీఎం జగన్‌ను ఏ శక్తులూ ఏమీ చేయలేవన్నారు. ఎల్లో మీడియా ఎంత దుష్ప్రచారం చేసినా ఫలితం లేదన్నారు. చంద్రబాబు డ్వాక్రా మహిళలకు చేసిన మోసాన్ని ప్రతి మహిళా గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంజలి జెడ్పీటీసీ గోవిందరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు డోలా రామచంద్రారెడ్డి సర్పంచ్ ధనశ్రీ తదితరులు పాల్గొన్నారు.

కదిరి రూరల్ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐగా బి.మోహన్



కదిరి అర్బన్: కదిరి రూరల్ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐగా బి.మోహన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న సీఐ సూర్యనారాయణను జిల్లా కేంద్రంలో వీఆర్‌కు అటాచ్ చేశారు. అనంతపురం సీసీఎస్‌లో పని చేస్తున్న మోహన్‌ను ఇక్కడికి బదిలీ చేశారు. కదిరి రూరల్ పరిధిలోని శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకుంటామని మోహన్ పేర్కొన్నారు.

జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

బత్తలపల్లి: ఈనెల 24, 25వ తేదీల్లో జరిగిన ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గస్థాయి క్రీడా పోటీల్లో శ్రీజ్యోతి హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటినట్లు ప్రధానోపాధ్యాయుడు మిడతల లక్ష్మీనారాయణ, స్కూల్ డైరెక్టర్ యం.ధర్మతేజ పేర్కొన్నారు. ఖోఖో బాలికల విభాగంలో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికై నట్లు పేర్కొన్నారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగపెద్దిరాజు, కాటమయ్య, రమేష్, శంకరయ్య, వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి



ఆదినారాయణ రెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి



పూలమాల వేస్తున్న కదిరి సమన్వయకర్త మక్బూల్ అహ్మద్

నల్లచెరువు: మండల పరిధిలోని దామవాండ్లపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు యనమల ఆదినారాయణరెడ్డి (49) గుండెపోటుతో బుధవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి, కదిరి సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్, సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసరెడ్డి, కదిరి వైఎస్సార్‌సీపీ నాయకుడు వజ్ర భాస్కర్‌రెడ్డి గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆదినారాయణరెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ బలోపేతానికి ఆదినారాయణరెడ్డి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథ నాయుడు, నాయకులు బసిరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, కన్వీనర్ బట్టీ హైదర్‌వలి, సర్పంచ్ యూసుఫ్, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్, శ్రీధర్‌రెడ్డి, వెంకటరెడ్డి, గోవిందురెడ్డి, కరీంఖాన్, శేఖర్‌రెడ్డి, అక్బర్, దొడ్డెప్ప, రమణ, దామ అశోక్ రెడ్డి, రవీంద్రారెడ్డి, నాగ భూషన్ యాదవ్, రామాంజనేయులు, జిలాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

చింత ఫలసాయం వేలం

అగళి : మండలంలోని ఇరిగేపల్లి, రాగినింగనపల్లి పంచాయతీలోని చింత ఫలసాయాన్ని గురువారం గ్రామ సచివాలయంలో అధికారులు వేలం వేశారు. ఇరిగేపల్లిలో చింత చెట్లను గిరిష రూ.45వేలు, నందరాజనపల్లి చింత చెట్లను ఈరగాటప్ప రూ. 22,500, రాగినింగనపల్లిలో చింత చెట్లను ఈరప్ప 95 వేలు, హనుమనపల్లి చింత చెట్లను ఈరప్ప 7 వేలు, మధూడి చింత చెట్లను రమేష్ 81,000 లకు దక్కించుకున్నారన్నారు. చింత ఫలసాయం ద్వారా ఇరిగేపల్లి పంచాయతీకి 67,500, రాగినింగనపల్లి పంచాయతీకి 1,02,000, మధూడి పంచాయతీకి 81,000 ఆదాయం వచ్చిందన్నారు. సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, వ్యాపారులు పాల్గొన్నారు.

కరియమ్మ, దొడగాటమ్మ ఉత్సవాలు ప్రారంభం



చిన్నదకులో దేవతలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

అమరాపురం: మండలంలోని హాలుకూరు పొలిమేరలో వెలసిన దొడగాటమ్మ, కరియమ్మ ఉత్సవాలు గురువారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. పావగడ తాలుకా నిడగల్లులో వెలసిన మారెమ్మదేవి, దొడగాటమ్మ, కరియమ్మ ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేకంగా పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు గురుదేవప్ప, కార్యదర్శి రామన్న కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం

- నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్
- చీకటిమానిపల్లిలో 55 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన మహిళలు, యువకులతో బీఎస్ మక్బూల్ అహమ్మద్

తనకల్లు: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్ అన్నారు. మండల పరిధిలోని చీకటిమానిపల్లిలో సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసులు రెడ్డి, వజ్ర భాస్కర్‌రెడ్డితో కలిసి గురువారం పలువురు పార్టీ నాయకులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం జగన్ అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. నాయకులు, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుని రానున్న ఎన్నికల్లో కదిరి నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేద్దామన్నారు. మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటే అన్ని వర్గాలకు మేలు చేకూరుతుందని తెలిపారు. వైఎస్సార్‌సీపీకి అందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు. పార్టీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసులురెడ్డి, నాయకుడు వజ్ర భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ గెలుపే లక్ష్యంగా అందరం సమష్టిగా పని చేద్దామన్నారు. అనంతరం తనకల్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీటీసీ మాధవరెడ్డిని వారి స్వగృహాల్లో మర్యాద పూర్వకంగా కలిశారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక..

గ్రామ మాజీ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకుడు బైక్ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో చీకటిమానిపల్లి, గేమే నాయక్ తండాల నుంచి టీడీపీకి చెందిన 55 కుటుంబాల్లోని మహిళలు, యువకులు, గిరిజనులు వైఎస్సార్‌సీపీలో చేరారు. నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్, సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసులురెడ్డి, నాయకులు వజ్ర భాస్కర్ రెడ్డి, లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి వారికి కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు పలువురు మహిళలు, యువకులు తెలియజేశారు. కార్యక్రమంలో అగ్రి బోర్డు చైర్మన్ కొండా మల్లికార్జున, సర్పంచ్ శ్రీనివాసులు, నాయకులు విశ్వనాథ్‌రెడ్డి, జనార్ధన్ రెడ్డి, అశోక్‌రెడ్డి, నరేంద్ర, దొరస్వామి, రామిరెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, చంద్రమోహన్, సూరి, రమణారెడ్డి, నీలకంఠారెడ్డి, మస్తాన్, నాగిరెడ్డి, బత్తల కిష్ట, హర్ష, లక్ష్మీరెడ్డి, హైదర్‌వలి, నరసింహులు, రామాంజులు, మహదేవారెడ్డి, మహేష్‌రెడ్డి, ఆదెన్న, చేదబావి నరసింహులు, ఉల్లక్కి నరసింహులు, లోకేష్‌రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేద్దాం

కదిరి: వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను గురువారం పలువురు కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న ఎన్నికల్లో పార్టీ శ్రేణులందరూ సమష్టిగా కృషి చేసి వైఎస్సార్‌సీపీని గెలిపిస్తామని తెలిపారు. మక్బూల్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగనన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందినట్లు తెలిపారు. తాను గ్రామాల్లో పర్యటిస్తుంటే ప్రతి ఒక్కరూ సాదరంగా స్వాగతం పలుకుతున్నారన్నారు. దానికి కారణం ముఖ్యమంత్రి జగనన్నే అని తెలిపారు. జగనన్న ప్రవేశపెట్టినన్ని సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేవన్నారు. కదిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఇక్కడ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటమి లేదన్నారు. కార్యకర్తలే తమ పార్టీకి బలం అని మక్బూల్ తెలియజేశారు.

ఎడ్ల బండ్ల పోటీలకు విరాళం

కదిరి అర్బన్: మండల పరిధిలోని పట్నం సమీపంలో శుక్రవారం జిల్లా స్థాయి ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహించనున్నారు. పోటీలకు వచ్చే వారికి భోజనాల ఏర్పాటుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ రూ.లక్ష విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని పోటీల నిర్వాహకులకు తన స్వగృహంలో అందజేశారు. కార్యక్రమంలో రాజారెడ్డితో పాటు పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



రూ.లక్ష విరాళం అందజేస్తున్న సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



ఎన్పీకుంట: విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న రెవెన్యూ, సచివాలయ సిబ్బంది



నల్లచెరువు: వైఎస్సార్ కూడలిలో విద్యార్థుల మానవహారం



గాండ్లపెంట: వైఎస్సార్ కూడలిలో ఓటుహక్కుపై ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

ధర్మవరం అర్బన్: యువతీ, యువకులు ఓటు హక్కును వినియోగించుకోవాలని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్లు పావని, భువనేశ్వరి, ఆనంద్ తెలిపారు. స్థానిక కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. 18 సంవత్సరాల వయస్సు దాటిన యువత ఓటు హక్కును ఉపయోగించుకోవాలన్నారు. సరైన నాయకుడుని ఎన్నుకోవాలంటే ఓటు హక్కు తప్పనిసరి అన్నారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

కదిరి అర్బన్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీఓ వంశీకృష్ణ, డీఎస్పీ శ్రీలత, తహసీల్దార్ సునీత, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.స్మిత, గర్ల్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎంఎస్ ప్రశాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. సీనియర్ ఓటర్లను దుశ్శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఈడీటీ ముకుందా పాల్గొన్నారు.

గాండ్లపెంట: ఓటరు దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ హమీద్‌బాషా ఆధ్వర్యంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. స్థానిక ఉన్నత పాఠశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన రోడ్డు మీదుగా వైఎస్సార్ కూడలి వద్దకు చేరుకుంది. ఓటు మన వజ్రాయుధం-విజ్ఞతతో వాడుకుందాం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో వీఆర్వో జయరాం, కార్యదర్శి మహమ్మద్ రఫీ, సోమశేఖరరెడ్డి, యశ్వంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు ముంతాజ్‌అలీ, ప్రసాద్ పాల్గొన్నారు.

నల్లచెరువు: జిల్లా పరిషత్ పాఠశాల నుంచి స్థానిక వైఎస్సార్ సర్కిల్ వరకూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రవికుమార్ మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అనంతరం వైఎస్సార్ కూడలిలో విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ తిరుపాల్ నాయక్, ఆర్ఐ అశోక్ పాల్గొన్నారు.

తాడిమర్రి: మండలంలోని పలు గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లో బీఎల్ఓలు గురువారం జాతీయ ఓటరు దినోత్సవం జరుపుకున్నారు. తాడిమర్రి, పెద్దకోట్ల, దాడితోట, పిన్నదరి, కునుకుంట్ల, చిల్లవారిపల్లి, ఎం.అగ్రహారం, నార్శింపల్లి తదితర గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓ) యువకులకు ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. అనంతరం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.

ఎన్పీకుంట: ఓటు హక్కుపై ప్రజల్లో చైతన్యం రావాలని తహసీల్దార్ నరేంద్రకుమార్ అన్నారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు వినియోగించుకోవడాన్ని సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా కుల, మత, ప్రాంత, వర్గ విబేధాలకు తావు లేకుండా దేశ భవిష్యత్తు కోసం ఓటు హక్కు వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో డీటీ రవినాయక్, వీఆర్‌ఓలు, వీఆర్ఏలు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

నల్లమాడ: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ ఎంఎస్ మల్లికార్జున సూచించారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం తహసీల్దార్ కార్యాలయం ముందు ప్రతిజ్ఞ చేశారు. డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండి ఇంతవరకూ ఓటు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఓటు సామాన్యుడి ఆయుధం అన్నారు. కార్యక్రమంలో వీఆర్‌ఓలు పెద్దన్న, అంజనప్ప, శారద, కురుమాల సర్పంచ్ లింగమూర్తి, బీజేపీ మండల కన్వీనర్ మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.



ధర్మవరం అర్బన్: ర్యాలీ చేస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ వలంటీర్లు



కదిరి అర్బన్: సీనియర్ ఓటర్లను సన్మానిస్తున్న దృశ్యం

కర్ణాటక మద్యం స్వాధీనం

అమడగూరు: మండలంలోని తలమర్లవాండ్లపల్లికి చెందిన శంకరయ్య అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ బలరామయ్య పేర్కొన్నారు. ముందుగా అందిన సమాచారం మేరకు తలమర్లవాండ్లపల్లి గ్రామ సమీపంలో కాపు కాయగా శంకరయ్య 80 కర్ణాటక మద్యం ప్యాకెట్లు తీసుకెళ్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జమేదారు సుధాకర్, చంద్రహాస్ పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్లపై అవగాహన

పెనుకొండ: పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గురువారం రిజిస్ట్రేషన్ల ప్రక్రియపై సబ్ రిజిస్ట్రార్ కుమార్‌స్వామిరెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ నెల 27 నుంచి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన స్థలాలను రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వనుంది. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎలా చేపట్టాలి అన్న అంశంపై సచివాలయ సిబ్బందికి అధికారులు అవగాహన కల్పించారు.

వైభవంగా చండికా హోమం

పావగడ: పట్టణంలోని బనశంకరి ఆలయంలో బనద పున్నమి రోజును పురస్కరించుకుని ప్రముఖ వేద పండితుడు అనంతరాం భట్ నేతృత్వంలో చండికా హోమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని 1116 నిమ్మకాయలతో అలంకరించారు. గత 5 రోజులుగా విశేష పూజలు నిర్వహిస్తున్నారు. అమ్మవారి దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు, మహిళలు తరలి వచ్చారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.